ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 28 సెప్టెంబరు, 2026 | పేజీలు :06

# మూడు దశాబ్దాల సేవలకు ఘన సన్మానం



వివరాలు మెయిన్‌లో...

# రంనాయక్‌సాగర్‌ను సందర్శించిన మాజీ మంత్రి హరీష్‌రావు





**కొండా లక్ష్మ ణ్ బాపూజీ గారి జీవితం మనందరికీ స్ఫూర్తి...**

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** కాళేశ్వరం మోటర్లు తరుచు ఆన్ అప్ పద్దతిలో నడుపుతే అవి దెబ్బతింటాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. ఆదివారం సిద్దిపేట నియోజకవర్గంలోని రంగనాయక సాగర్‌ను ఆయన సందర్శించారు. రంగనాయక సాగర్ లో జలకళను చూసి సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం మోటార్లను ఎనిమిది గంటలు నడిపి 16 గంటలు బంద్ చేస్తుందని, దీని ప్రభావం మోటార్లపై పడి బేరింగులు దెబ్బతింటాయని చెప్పారు.. 24 గంటలు నడిపి రిజర్వాయర్లను నింపాలని ఈ సందర్బంగా కోరారు. రంగనాయక సాగర్‌ను పూర్తిస్థాయిలో నింపి రైతుల పంట పొలాలకు సాగునీరు అందించాలన్నారు. ఇప్పటికే రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా నంగునూరు మండలం లోని నర్మెట గ్రామం లోగల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి గోదావరి జలాలు అంది నీటి కొరత తీరిందన్నారు. వచ్చే యా సంగికి సాగునీరు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.

ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రా వు మాట్లాడుతూ...కొండా లక్ష్మ ణ్ బాపూజీ గారి జీవితం మనందరికీ స్ఫూర్తి... ఆయనకు పదవుల కంటే ప్రజలే ముఖ్యమని అన్నారు. అధికారంకంటే ఆశయమే ము ఖ్యం. తన వ్యక్తిగత ప్రయోజనాల కంటే తెలంగాణ ప్రజల ఆకాంక్షలే ముఖ్యమని స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని దేశం కోసం పోరాడిన బాపూజీ గారు, ఆ తర్వాత తెలంగాణ ప్రజల హక్కుల కోసం కూడా అదే స్ఫూర్తితో పోరాటం చే శారు. ఆదివారం సిద్దిపేట జిల్లా కేం ద్రంలో కొండ లక్ష్మ ణ్ బాపుజీ విగ్రహానికి మాజీ మంత్రి హరీష్ రావు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

# వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల పరీక్షల నిర్వహణ



**ప్రజాపక్షం /జనగామ:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వివిధ కేటగిరిలో ఖాళీగా ఉన్న పోస్టులకు ఆదివారం జిల్లా కలెక్టరేట్‌లో పరీక్ష జరగగా ప్రశాంతంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరిగాయి. 11 పోస్టులకు 281 మంది ధరఖాస్తు చేసుకోగా 233 మంది హాజరు కాగా 48 మంది గైర్హాజర్ అయ్యారు. పరీక్షలను జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఫిజీషియన్ పోస్టు ఒకటి ఉండగా 12 మంది ధరఖాస్తు చేసుకొని ఏడుగురు పరీక్షలు రాశారు. ఎంఎల్హెచ్పీ ఆరు పోస్టులు ఉండగా 166 మంది ధరఖాస్తు చేసుకోగా 130 మంది పరీక్షలకు హాజరు కాగా 36 మంది గైర్హాజర్ అయ్యారు. ల్యాబ్ టెక్నిషియన్ రెండు పోస్టులు ఉండగా 96 మంది ధరఖాస్తు చేసుకున్నారు. ఆరుగురు గైర్హాజర్ కాగా 90 మంది పరీక్షలు వ్రాశారు. సైకియాట్రిస్ట్ ఒక పోస్టు ఉండగా ఒక అభ్యర్ధి దరఖాస్తు చేసుకోగా ఆయన పరీక్షకు హాజరు కాలేదు. ఆప్థాల్మిక్ అసిస్టెంట్ ఒక పోస్టు ఉండగా ఆరుగురు ధరఖాస్తు చేసుకొని ఆరుగురు పరీక్షలు రాశారు. ఈ పరీక్షల నిర్వాహణను జిల్లా కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ బెన్నాలోం, ఉపాధి కల్పన అధికారి కుమారస్వామి పర్యవేక్షించారు.



# ఆటలు ఆరోగ్యవంతమైన జీవనానికి దోహదం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నేటి సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించేందుకు ఆటలు ఎంతో మేలు చేస్తాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తెలిపారు. ఆదివా రం జిల్లా కేంద్రంలో అఫీషియల్ వాలీబాల్ అసోసియేషన్ వివేకానంద సేవ సమితి అధ్యక్షులు కొలుగూరి సంజీవరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్‌సిరి శెట్టి సంకీర్త్ తో కలిసి వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. ముందుగా అఫీషియల్ వాలీబాల్ అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే కు స్వాగతం శాలువాతో సన్మానించారు. అనంతరం క్రీడాకారులతో కలిసి కాసేపు వాలిబాల్ ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆటలు మానసిక వికాసంతో పాటు శారీరక దృఢత్వానికి మేలు చేస్తాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అనేక కా ర్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గుర్తు చే శారు. క్రీడాకారులందరూ జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. జిల్లా ఎస్‌పి సిరి శెట్టి సంకీర్త్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్, కౌన్సిలర్లు అప్పం కిషన్, కురిమిళ్ళ శ్రీనివాస్, వేముల జ్యోతి శ్రీకాంత్, కవిత,పొనకంటి శ్రీనివాస్, మేఘన వాలీబాల్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/ వరంగల్ :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, యువత ఎంచుకున్న రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మై యూత్ మైహెల్త్ మై ప్రైడ్" కార్యక్రమం ద్వారా యువతకు ఆరోగ్య అవగాహన,నషా ముక్త్ భారత్ అభియాన్ 100 ఆదివారాల శిబిరాలలో భాగంగా నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమాన్ని వరంగల్‌లోని ఎంజిఎం ఆసుపత్రి కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మై యూత్ మైహెల్త్ మై ప్రైడ్ పేరిట యువతకు ఆరోగ్య అవగాహన కార్యక్రమంతో పాటు హెల్త్ స్క్రినింగ్ క్యాంప్ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ దేశ జనాభాలో యువత శాతం గణనీయంగా ఉందని, యువత మంచి అలవాట్లను అలవరచుకొని విద్య, జ్ఞానం, శారీరక, ఆర్థిక సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, మద్యం, పొగాకు తదితర వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు.మెరుగైన ఆలోచనలు మెరుగైన భవిష్యత్తు దిశగా యువత ముందుకు సాగాలని, దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్‌కార్యక్రమంలో భాగంగా యువతకు బిఎంఐ, బిపి, సాధారణ ఆరోగ్య పరీక్షలు, వైద్యుల ద్వారా ఆరోగ్య సలహాలు,అవసరమై న కౌన్సెలింగ్ అందించారు. వివిధ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య సేవలకు రిఫర్ చేసే విధం గా స్క్రీనింగ్ 120 మంది యువతకు నిర్వహించారు. 100 ఆ దివారాల శిబిరం నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్‌లో భాగంగా యువతలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక దుష్ప్రభావాలపై నిరంతర అవగాహన కా ర్యక్రమాలు నిర్వహించాలని అధికారులు సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి, వ్యసన విముక్తి ,బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తిని పెంపొందించే దిశగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజారెడ్డి, ఎంజిఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారిడాక్టర్ అరుణ్ జోషి, జిల్లా యువజన అధికారి బి. సంజీవ్, ఎన్ఐటి ప్రొఫెసర్ వెంకన్న, వైద్య అధికారులు డాక్టర్ ఎం. శ్రవణ్ కుమార్, డాక్టర్ వేద కిరణ్, ఫిజిషియన్ డాక్టర్ విశ్వభారత్ రెడ్డి, సైక్రియాటిస్ట్ డాక్టర్ భరత్, డిపిఎం(హెచ్ఐవి/ఎయిడ్స్) స్వప్న, మాధురి, నర్సింగ్ ట్యూటర్ రాణి, డిప్యూటీ డెమో ఎస్. వెంకటేశ్వర్లు, నర్సింగ్ విద్యార్థులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత పెంపుదలతో ఆర్థిక పురోగతి

**ప్రజాపక్షం/వేలేరు :** అక్షరాస్యతతోనే ఆర్థిక పురోగతిని సాధించ వచ్చునని ఎంఇఒ మొగిళిచెర్ల చంద్రమౌళి,వేలేరు మండల మహిళా సమాఖ్య ఎపిఎం అనిత అన్నారు.ఆదివారం వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో మహిళా సమైఖ్య ఎపిఎం అనిత ఆద్వర్యంలో ఉల్లాస్ (అమ్మకు అక్షరమాల)వయోజన అక్షరాస్యత పరీక్ష నిర్వహించగా మండలవ్యాప్తంగా 380 మహిళలు పరీక్ష రాశారని తెలిపారు.ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఇంటిలో చదువుకున్న మహిళ ఉండడం కుటుంబ ఆర్థికప్రగతికి,సమాజ పురోగతికి దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంఇఒ చంద్రమౌళి,ఎపిఎం అనిత,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,విఒఎలు వయోజనులు పాల్గొన్నారు.

## లాన్ టెన్నిస్‌లో రాణించాలి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** విద్యార్థులు లాన్ టెన్నిస్‌లో ప్రతిభను పెంపొందించుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని వరంగల్ పిఇటి అసోసియేషన్ అధ్యక్షుడు, లాన్ టెన్నిస్ పోటీల కన్వీనర్ మన్నం వెంకటేశ్వర్లు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పాఠశాలల అండర్14, అండర్17 బాలబాలికల లాన్ టెన్నిస్ సెలెక్షన్స్ హనుమకొండ జెఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించడంతో పాటు నిరంతరం సాధన చేయాలని విద్యార్థులకు సూచించారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు పిఇటిలు కృషి చేయాలని అన్నారు.సెలెక్షన్స్‌లో పాఠశాలల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వరంగల్ పాఠశాలల క్రీడల కార్యదర్శి పుల్ల అనిల్ కుమార్, పీడిలు జన్ను బాబు, వెంకటేశం, పాషా, సమ్మయ్య, సలార్, పాక శ్రీనివాస్, రఘువీర్, కరిత, హేమలత, స్వరూప, మల్లయ్య, వెంకట్ పాల్గొన్నారు.

## ఉద్యోగ సేవా రంగంలో జాతీయ పురస్కారం




**ప్రజాపక్షం/కమలాపూర్:** ఉద్యోగ సేవా రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తూ, ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఊకంటి మహేందర్ పోస్ట్‌మాస్టర్, జమ్మికుంట అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం గ్రూప్ సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడికి జాతీయ స్థాయి పురస్కారం 2026 లభించడం అభినందనీయమని తపాలా ఉద్యోగుల సంఘం తెలంగాణ ప్రతినిధులు పేర్కొన్నారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, సేవా ప్రయోజనాల పరిరక్షణతో పాటు తపాలా శాఖ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని గుర్తించి పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం తెలుగు వెలుగు సాహితి వేదిక 2026 సందర్భంగా ఈనెల 27న వరంగల్, తెలంగాణలో నిర్వహించి పురస్కారాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తపాలా ఉద్యోగుల సంఘం తెలంగాణ ప్రతినిధులు, సహచార ఉద్యోగులు మహేందర్‌కిహృదయపూర్వకనందనలు తెలిపారు.

## లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి

### కుడా మాజీ చైర్మన్, ఒబిసి చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి వేడుకలను రాంనగర్ బిసి భవన్ లో ఒబిసిఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి కుడా మాజీ చైర్మన్,ఒబిసి చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం పోరాడారని గుర్తుచేశారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని సైతం త్యాగం చేసి ప్రజా ఆకాంక్షలకు అండగా నిలిచిన మహనీయుడనీ సుందర్ రాజ్ యాదవ్ కొనియాడారు. కొండా లక్ష్మీ బాపూజీ త్యాగం, ప్రజాసేవ, తెలంగాణ పట్ల ఉన్న నిబద్ధత నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కుడా మాజీ చైర్మన్, ఒబిసిచైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ అన్నారు... ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్,బిసి నాయకులు వేణుమాధవ్, దయాకర్, రాజు, అశోక్, పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కూరపాటి సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మలిదశ తెలంగాణ ఉద్యమంలోనూ, విద్యా రంగ పరిరక్షణలోనూ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ అందించిన సేవలు ఎనలేనివని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కొనియాడారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని 'ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్' ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ ఆత్మీయ సన్మాన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, ట్రస్ట్ చైర్మన్ వన్నాల శ్రీరాములు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ ఉద్యమకారుడిగా, విద్యావేత్తగా సమాజానికి ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. అకుట్ చైర్మన్‌గా, తెలంగాణ ఉద్యమకారుల వేదిక అధ్యక్షుడిగా ఉద్యమ సమయంలో ప్రజలను, మేధావులను ఒక తాటిపైకి తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కేయూ ఎస్డీఎల్సీఈ డైరెక్టర్‌గా పేద విద్యార్థులకు విద్యను చేరువ చేసిన ఆయన ప్రతిభను, త్యాగాలను గుర్తించి ప్రభుత్వం తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం అత్యంత సముచితమని అన్నారు. ఆయన నాయకత్వంలో తెలంగాణ భాష, సంస్కృతి, పాఠ్య పుస్తకాల వికాసం మరింత ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ట్రస్ట్ బోర్డు ప్రతినిధులు, ప్రముఖులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మేర సంఘం కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకట్రాజం, కమలాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరవీందర్, ఉమ్మడి వరంగల్ జడ్పీ మాజీ చైర్మన్ సాంబారి సమ్మారావు, పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ట్రస్ట్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి దాసరి ప్రేమ సాగర్,ట్రస్ట్ డైరెక్టర్ వేముల సదానందం, ఐజేయూ హన్మకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం కేశవమూర్తి, పోపా వరంగల్ జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర రావు, తపాలా ఉద్యోగుల సంఘం ఆల్ ఇండియా అధ్యక్షులు బొడ్డుల వెంకటేశ్వర్లు, వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వలస సుధీర్, చేనేత కళాకారులు అవార్డు గ్రహీత పిట్ట రాములుపాల్గొన్నారు.

## నబారా పురస్కారాన్ని అందుకున్న ఎన్వీఎన్ చారి



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** తెలంగాణ రచయితల సంఘం, నబారా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం హన్మకొండలోని శ్రీ రాజరాజ నరేంద్రాంధ్ర భాషా నిలయ ంలో నబారా పురస్కారం 2026 ప్రధానోత్సవ సభ జరిగిం ది. తెరసం జిల్లా అధ్యక్షులు పొట్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అతిథుల మధ్య ప్రముఖ పద్య కవి డాక్టర్ ఎన్వీఎన్ చారికి పురస్కారంతో పాటు రూ .5000ల నగదు బహుమతి, జ్ఞాపిక అందజేశారు. ఈ సం దర్భంగా హాజరైన కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్ర హీత డాక్టర్ అంపశయ్య నవీన్, గన్నమరాజు గిరిజా మ నోహరబాబు మాట్లాడుతూ డాక్టర్ ఎన్.వి.ఎన్. చారి అనేక అవధానాల్లో పాల్గొన్నారని, ఆకాశవాణి కేంద్రాల ద్వారా కథలు, వ్యాసాలు, కవితలను ప్రసారం చేయడంతో పాటు గాంధీజీ ఆత్మకథ, భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర, భా రత రాజ్యాంగం వంటి అంశాలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొని తన సత్తా చాటారని అన్నారు. 'సమస్యాపూరణం' పేరుతో సుమారు ఇప్పటి వరకు ఇరవై ఐదు వం దల పద్యాల రచన కూడా చేపట్టడం విశేషణమని పేర్కొన్నారు. నబారా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ డా.పాంచాల్ రా య్ మాట్లాడుతూ డా.ఎన్వీఎన్ చారి చేస్తున్న సాహితీసేల ను గుర్తించి ఈ అవార్డును అందించామని అన్నారు. అనంతరం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ పురస్కారాన్ని అందుకున్న ప్రముఖ కవి విఆర్ విద్యార్థి ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అవార్డు గ్రహీతలను కార్తీక రాజు, రామ రత్నామాల పరిచయం చేశారు. బిల్ల మహేందర్ స మన్వయకర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో కవులు నాగిళ్ల రామశాస్త్రి, దాస్యం సేనాధిపతి, డా.కర్రె సదాశివ్, రాం బ్రహ్మచారి, కోడెం సురేందర్ నమిలికొండ బాలకిషన్ రావు అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుదాం



**ప్రజాపక్షం/అంతర్గాం :** జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ 154వ ఆవిర్భావ వార్షికోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేట భగత్‌సింగ్ భవన్‌లో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ అంతర్గాం సబ్ డివిజన్ ఆధ్వర్యంలో కుల నిర్మూలన సదస్సు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు తోకల రమేష్ మాట్లాడుతూ, కుల వ్యవస్థను, దానిని కాపాడుతున్న సనాతన ధర్మం, మనువాదాన్ని నిర్మూలించాలనే లక్ష్యంతోనే 1873 సెప్టెంబర్ 24న పూలే సత్యశోధక్ సమాజ్ స్థాపించారన్నారు. మండల నాయకులు మాలెం తిరుపతి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఈదునూరి నరేష్, గుజ్జుల సత్యనారాయణరెడ్డి, మెరుగు చంద్రయ్యలు పాల్గొన్నారు.

## అమ్మల చేతుల్లో అక్షరాల వెలుగు

**ప్రజాపక్షం/ఖానాపురం:** మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించే లక్ష్యంతో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'ఉల్లాస్..నవ భారత సాక్షరత' కార్యక్రమంలో భాగంగా ఖానాపురం మండల కేంద్రంలో 'అమ్మకు అక్షరమాల' పరీక్షను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని నిరక్షరాస్యులైన తల్లులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పరీక్ష రాశారు. కార్యక్రమానికి సర్పంచ్ దాసరి రమేష్, ఏపిఎం రమాదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. అమ్మలు ఆసక్తిగా అక్షరాలు దిద్దుతూ పరీక్ష రాయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ చదవడం, రాయ డం నేర్చుకోవాలని లక్ష్యంతోనే ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రమాదేవి, సిసి పద్మ, మహిళా సంఘాల సిఏలు శ్రీలత, శ్రీదేవి, సునీత, భవాని, హంసరాణితో పాటు సంఘ సభ్యులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యూత్ కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం యూత్ అసోసియేషన్ వ్యవస్థాపన అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గౌరవ అధ్యక్షుడు బోనగిరి సతీష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కత్తి రవి, ఉపాధ్యక్షులుగా చెనబోయిన సురేష్, ప్రధాన కార్యదర్శిగా మామిండ్ల పరమేశ్, కోశాధికారిగా సిరికొండ సురేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. క్యాషియర్ అందే వెంకటమల్లయ్య, సలహాదారులు కత్తి శరత్, చెనబోయిన దిలీప్, పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి గీత కార్మికుడికి సభ్యత్వ కార్డులు

**ప్రజాపక్షం / నర్సంపేట :** అర్హత ఉన్న ప్రతి గీత కార్మికుడికి సభ్యత్వ కార్డులు అందిస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు గంధం శ్రీను గౌడ్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని మాదన్నపేట, నాగుర్లపల్లి గ్రామంలో ఆదివారం కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులు దేశిని ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎంపిక చేశారు. సంఘం అధ్యక్షుడిగా గంధం శ్రీను గౌడ్, ఉపాధ్యక్షుడిగా మచ్చిక సతీష్ గౌడ్, కార్యదర్శిగా కట్ల పెద్ద రాజు, కోశాధికారిగా కట్ల చిన్న రాజు ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా గాధగోని రాజు, దేశిని దేవేందర్, కట్ల శ్యామ్ రాజ్, గంధం తిరుమలేష్, సారా రాజు, సారో కల్లు పెద్దమనిషి మేడపల్లి ప్రసాద్, బొట్టు పెద్దమనిషి గాధగోని సుదర్శన్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గంధం శ్రీను గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘం అభివృద్ధితో పాటు గీత కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. అర్హత కలిగిన ప్రతి గీత కార్మికుడికి గౌడ సభ్యత్వ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం నుంచి గౌడులు, గీత కార్మికులకు అందే సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామన్నారు. సంఘ సభ్యుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కుల సంఘం సభ్యులు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సాగరంలో బతుకమ్మ తల్లి విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని సాగరంలో బతుకమ్మ తల్లి విగ్రహ ఏర్పాటుకు ఆదివారం శంకుస్థాపనచేశారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన పినింటి అనిత చంద్రశేఖర్ దంపతులు రూ.2.5లక్షలు విరాళం అందించగా బతుకమ్మ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మమత చేతన్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో బతుకమ్మ తల్లి విగ్రహ ఏర్పాటుకు విరాళం అందించిన చంద్రశేఖర్ నిత దంపతులకు గ్రామం తరుపున అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుమన్, మహేశ్వర రావు, కుమారస్వామి, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# కార్మిక సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ముందుకు పోవాలి

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి పిలుపునిచ్చారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిబిజికెఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టిబిజికెఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డితో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ నాయకత్వంలో అనేక కీలక నిర్ణయాలు, ప్రయోగాలతో ఎంతో మంది కార్మికులకు మేలు జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి సంస్థను పరిరక్షించడంతో పాటు కార్మికుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సింగరేణి భవిష్యత్తు బాగుండాలంటే కార్మికుల సమస్యలను బలంగా ప్రశ్నించే గుర్తింపు పొందిన కార్మిక సంఘం అవసరమని పేర్కొన్నారు. గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సరైంది కాదని అన్నారు. ఎన్నికల నిర్వహణపై తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించామని, కోర్టు తీర్పు అనంతరం ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కార్మికుల సమస్యలపై పోరాడేందుకు టిబిజికెఎస్ నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. సింగరేణి సంస్థ బలోపేతం కావాలి,కార్మికుల హక్కులు కాపాడబడాలి,కార్మికుల భవిష్యత్తుకు భద్రత కల్పించాలి అనే లక్ష్యంతో కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు.

# మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని చింతలతండ గ్రామనాయకుని ఎన్నికను ఆదివారం గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోగా గ్రామనాయకునిగా మాలోతు సరిరామ్‌నాయక్ ,కారోబార్‌గా అంగోతు సాంబయ్యను ఎన్నుకున్నారు అనంతరం తండావాసులు ఎర్రబెల్లి గ్రామమాజీసర్పంచ్ కాలేరు చినబాబు తండ్రి కాలేరు కొరివయ్య ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు.కార్యక్రమంలో చింతలతండ సర్పంచ్ మాలోతు రాజు,ఉపసర్పంచ్ భాస్కర్,మాజీసర్పంచ్ రామ్‌చందర్,అడ్వొకెట్ అంగోతు సాంబయ్య, తిరుపతి,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# 9వ ఆవిర్భావ సభకు తరలిన ఉద్యమకారులు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** యాదగిరి గుట్టలో జరుగుతున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ 09 వ ఆవిర్భావ సభకు భూపాలపల్లి జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ నుండి భారీగా తరలి వెళ్లారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి మందల రవీందర్ రెడ్డి, నియోజక కన్వీనర్ పైడిపల్లి రమేశ్, రాష్ట్ర నాయకులు పున్నం రవి, కత్తి సంపత్, జిల్లా అధ్యక్షులు గట్టయ్య, జిల్లా నాయకులు తాటి వెంకన్న, మెట్టు ప్రభాకర్ రెడ్డి, బీముని శరత్, మహ్మద్ అన్వర్ పాష, మండల అధ్యక్షులు గుజ్జ గంగాధర్ రావు, జెన్ను యుగేంధర్, బొడ్డు తిరుపతి, చదువు అన్నారెడ్డి, పత్తి బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు యాళ్ల సురేందర్, బిల్ల అశోక్ రెడ్డి, అశోక్, ఉద్యమకారులు భారిగా తరలి వెళ్లారు.

# బిజెవైఎం మండలాధ్యక్షుడిగా రాయపురం అనిల్

**ప్రజాపక్షం/ములుగు :** భారతీయ జనతా యువమోర్చా(బిజేవైఎం) ములుగు మండలాధ్యక్షుడిగా రాయపురం అనిల్ నియమితులయ్యారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం చేతుల మీదుగా, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మాదరి శ్రీకాంత్ సమక్షంలో అనిల్‌కు నియామక ఉత్తర్వులను అందజేశారు. అనిల్ గతంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబివిపి)లో పనిచేస్తూ విద్యార్థులు యువత సమస్యలపై తనవంతు కృషి చేశారు. ప్రస్తుతం బిజేవైఎం మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానన్నారు. యువతను పెద్ద సంఖ్యలో బిజెపి వైపు ఆకర్షించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం, మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజుతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులకు అనిల్ కృతజ్ఞతలు తెలిపారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన అవసరం

## సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** సమాచార హక్కు చట్టం పై అవగాహనా అవసరం అని సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాసరావు అన్నారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ లో ఆదివారం గుడిమళ్ళ రవికుమార్ సభాధ్యక్షతన సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అధితిగా సమాచార హక్కు చట్టం కమీషనర్ పివి శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచారా హక్కు పై ప్రజలకు అహగహన ఎంతో అవసరమని, ప్రతి మనిషికి ఏదో ఒక సమయంలో ఉపయోగ పడే ఆయుధం అని, దీన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన వివరించారు. ప్రస్తుత వ్యవస్థలో సమస్యలు ఎవరికీ చెప్పుకోవాలో తెలియని పరిస్థితి లో ప్రజలు ఉన్నారని, ఇలాంటి సదస్సుల వలన సమాచార హక్కు చట్టం ఎంతో దోహద పడుతుందని ఆయన అన్నారు.చాలా సందర్భాల్లో అధికారులకు సమస్యలు వినే ఓపిక లేకపోవడం బాధకరం అని ఆయన అన్నారు. సభాధ్యక్షులు గుడిమళ్ళ రవికుమార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యంలో ప్రముఖ పాత్ర పోసిస్తుందని, దీనిపై ప్రతి ఒక్కరికీ అవగాహనా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్ని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నేరేళ్ల శోభ, శ్రీనివాస్ కుమార్, ప్రొఫెసర్ జ్యోతి రాణి, కొలురు వెంకన్న, పెద్ది ఆంజనేయులు, నిమ్మల శ్రీనివాస్, కూతురు సత్యనారాయణ,మండల పరుషరాములు పాల్గొన్నారు.

# ఉల్లాస్‌తో మహిళల్లో అక్షర జ్ఞానానికి కొత్త వెలుగు



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:** గ్రేటర్ వరంగల్ నగరంలో మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించి, వారిని సంపూర్ణ అక్షరజ్ఞానులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఉల్లాస్..(నవభారత్ సాక్షరత) కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 47పరీక్ష కేంద్రాల్లో సుమారు 3700 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ అదనపు కలెక్టర్ వైవి గణేష్, జిడబ్ల్యూఎంసి ఉప కమిషనర్ సమ్మయ్యతో కలిసి కొత్తవాడ ప్రభుత్వ పాఠశాల, గిర్మాజీపేట ప్రభుత్వ పాఠశాల, వరంగల్ కరీమాబాద్ ప్రభుత్వ పాఠశాల తదితర పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. పరీక్షలకు హాజరైన మహిళలతో మాట్లాడి, కేంద్రాల్లో కల్పించిన సౌకర్యాలు, హాజరు, పరీక్ష నిర్వహణ విధానం తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వై వి గణేశ్ మాట్లాడుతూ అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం నేర్చుకోవడం మాత్రమే కాకుండా, మహిళలు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలను అర్థం చేసుకుని వాటిని పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు దోహదపడుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్, మార్చి మాసాల్లో ఉల్లాస్ కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాల పైబడిన మహిళలకు ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మహిళలు ఉత్సాహంగా పరీక్షలకు హాజరై తమ అభ్యసన సామర్థ్యాన్ని ప్రదర్శించారు. కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు మహిళల్లో ఆత్మవిశ్వాసం, అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ ఇన్‌చార్జి అధికారి నాగేశ్వర్ రావు, డిఎంసిలు రేణుక, రజిత టిఎంసి రమేష్, ఆర్‌పిలు, సిఓలు, పాల్గొన్నారు.

# గ్రావెల్ వేసి సిసి రోడ్డు నిర్మించాలి

**ప్రజాపక్షం/ములుగు:** రాబోయే విజయదశమి(దసరా) ఉత్సవాలను పురస్కరించుకొని భక్తులు, ప్రజలు ప్రశాంతంగా పండగ జరుపుకునేలా దసరా ఉత్సవాల ప్రాంగణానికి వెళ్లే రహదారిని ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దసరా మార్గంలో రోడ్డు అంతా గోతులు, బురదతో నిండిపోయిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ రహదారికి గ్రావెల్ వేసి రోలింగ్ చేసిన తర్వాత మాత్రమే సిసి రోడ్డు నిర్మించాలని, అలా చేస్తేనే రోడ్డు నిలబడుతుందని ప్రభుత్వం, అధికారులను కోరారు. లేనిపక్షంలో గోదావరి ముంపు తాకిడికి ఈ రహదారి మళ్లీ పాడైపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అదేవిధంగా ఒకవేళ ప్రభుత్వం నుండి తక్షణ స్పందన లేకపోయినా, భక్తులు ఇబ్బంది కల్గకుండా వేసి సదును చేసి, దసరా పండగ ఉత్సవాలను ఘనంగా జరుపుకునేలా తాత్కాలిక ఏర్పాట్లు చేస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు. పండగ సమయానికి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ పరిశీలన కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి, కూనూరు అశోక్ గౌడ్, తాడూరి రఘు, ఎండి ఖాజా పాషా, కర్ర రవీందర్, కార్యదర్శి జనార్ధన్, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, గార ఆనందు, ఖాతా యాదగిరి, యలవర్తి శ్రీనివాస్, రమేష్, బిఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కడియం హామీతో సద్దుమణిగిన ప్రోటోకాల్ వివాదం

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** మండలం లోని లక్ష్మీ తండాలో ఆదివారం నూతన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం వివాదాస్పదం గా మారింది. శిలాఫలకంపై స్థానిక సర్పంచ్ పైజావుల రవి పేరు లేకపోవడంతో అట్టి విషయాన్ని టిఆర్ఎస్ మండల పార్టీ నాయకుల దృష్టికి ఆయన తీసుకెళ్లాడు. సర్పంచ్ సమాచారం మేరకు మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ కోఆర్డినేటర్ కుర్ర రాజేందర్ నాయక్, ఆరూరి మల్లేష్ తో పాటు కార్యకర్తలు గ్రామస్తులు సమావేశమై ఎమ్మెల్యే కడియం శ్రీహరిని అడ్డుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో స్థానిక ఎస్సై నరేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు నచ్చజెప్పి అక్కడి నుండి పంపించారు. అప్పటికే గ్రామం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అంతా మోహరించారు. సబ్ స్టేషన్ శిలాఫలకంపై ప్రోటోకాల్ సమస్య తలెత్తిందన్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా లక్ష్మీ తండా గ్రామ సర్పంచ్ పయ్యావుల రవికి ఫోన్ చేసి అధికారుల తప్పిదాన్ని తాను కూడా సహించేది లేదని,తప్పకుండా శిలాఫలకంపై సర్పంచ్ పేరు పెట్టించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో బిఆర్ఎస్ నాయకులు శాంతించారు. దీంతో సర్పంచ్ ప్రోటోకాల్ వివాదం సద్దుమణిగింది.

# ప్రీ ప్రైమరీ పోస్టుల భర్తీలో అక్రమాలకు తావివ్వొద్దు

**ప్రజాపక్షం/చిట్యాల:**మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో భర్తీ చేయనున్న ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టుల నియామక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ డిమాండ్ చేశారు. అర్హత కలిగిన అభ్యర్థులకు కాకుండా అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు పోస్టుల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఒక్కో పోస్టుకు రూ.50 వేల నుండి రూ.1లక్ష వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు అభ్యర్థుల నుండి వస్తున్నాయని తెలిపారు. మధ్య తరగతి కుటుంబాలకు చెందిన నిరుద్యోగులు ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకుంటే వారికి అన్యాయం జరగకుండా అర్హత, మెరిట్ ఆధారంగా నియామకాలు చేపట్టాలని కోరారు. పోస్టుల భర్తీలో డబ్బుల వసూళ్లకు సంబంధించిన ఆరోపణలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎంఎల్‌ఏ వెంటనే స్పందించి నియామక ప్రక్రియపై పర్యవేక్షణ చేపట్టి అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నియామకాల్లో అక్రమాలు జరిగితే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని శ్రీకాంత్ హెచ్చరించారు. అర్హులైన నిరుద్యోగులకు న్యాయం జరిగేలా పోస్టుల భర్తీని నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆయన కోరారు.

# విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుడు మడ్క మధు ప్రత్యేక కృషి



**ప్రజాపక్షం/మహాదేవపూర్;**విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తూ ఆదర్శ ఉపాధ్యాయుడిగా అభినందన లు పొందుతున్నారు. జిల్లా పరిషత్ బాలికల ఉనన్నత పాఠశాల ఉపాధ్యాయుడు మడ్క మధు.ఈ సందర్భం గా విద్యార్థులు తల్లిదండ్రుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.పాఠ్య పుస్తక బోధనలకే పరిమితం కాకుండా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు.ముఖ్యంగా విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొదిస్తూ ముఖ్యంగా ఐ కోడింగ్‌ను కనుబొమ్మలు,చెవులతో మాట్లాడే నూతన పరిజ్ఞనాన్ని ఆవిశ్కరిస్తూ చిన్న వయసులోనే ప్రత్యేక నైపుణ్యాలను నేర్పిస్తున్నారు.అంతే కాకుండా పేద విద్యార్థులకు నేషనల్ స్కాలర్‌షిప్ పరీక్షలకు ప్రత్యేకంగా సిద్ధం చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు.ఏటా ఎందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెస్తున్నారు.విద్యతో పాటు క్రమ శిక్షణ,నైతిక విలువలు నేర్పిస్తూ ఆదర్శ ఉపాధ్యాయునిగా అందిస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక చేయడం పట్ల విద్యార్థు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో అభినందనలు తెలుపు తున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



ప్రజాపక్షం/ఖానాపురం: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త భూక్య రవి అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని నర్సంపేట ఏఎంసి వైస్ చైర్మన్, ఖానాపురం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు శనివారం పరామర్శించారు. రవి పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మనో ధైర్యం కల్పించారు. ఖానాపురం కాంగ్రెస్ పార్టీ సహకారంతో రూ.35వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రవి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ ఆత్మ చైర్మన్ ఎడ్ల భిక్షం రెడ్డి, ఖానాపురం పిఏసిఎస్ డైరెక్టర్ దేవినేని వేణుగోపాల్ రావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తాఫా, వార్డు సభ్యులు శాఖమూరి ముఖేష్, చలిగంటి మల్లికార్జున్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మండవ ప్రసాద్‌రావు, నాగార్జునరెడ్డి, శాఖమూరి కృష్ణ, శ్యామ రవి, ఎడ్ల మోహన్‌రెడ్డి, చుండూరి శ్రీనివాసరావు, పెండ్లి ఆనంద్, శాఖమూరి వెంకటేశ్వర్లు, కిరణ్, లింగయ్య, రూప్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై రచయితలు స్పందించాలి



ప్రజాపక్షం/నెక్కొండ: సమాజంలో నెలకొన్న సమస్యలపై రచయితలు స్పందిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించేలా రచనలు చేయాలని రాపాక శ్రీనివాస్ అన్నారు. మానుకోట జిల్లాలో అభ్యుదయ రచయితల సంఘం(అరసం) ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో చోటు చేసుకుంటున్న పరిణామాలను రచయితలు నిశితంగా పరిశీలించి, ప్రజల సమస్యలను తమ రచనల ద్వారా ప్రతిబింబించాలని సూచించారు.

## అణగారిన దళిత గొంతుకలన్నీ ఏకం కావాలి



ప్రజాపక్షం / నల్లబెల్లి : సమాజ మార్పు కోసం ప్రశ్నించే అణగారిన దళిత గొంతుకలన్నీ ఏకమై దళిత సంఘాల ఐక్యతతో చైతన్యంతో హక్కుల కోసం ఉద్యమించాలని దళితమేధాశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొట్ల పవన్ అన్నారు . ఆదివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని దస్తగిరిపల్లిలో దళిత మేధాశక్తి గ్రామ కమిటీ ఏర్పాటుకు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈసందర్భంగా బొట్ల పవన్ మాట్లాడుతూ దళితులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకై సమాజ మార్పు కోసం ప్రశ్నించే అణగారిన గొంతుకలన్నీ ఒక్కటై దళిత జాతుల అభివృద్ధికి పాటు పడాలని కోరారు.

# కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా ర్యాలీ

ప్రజాపక్షం / జనగామ : ఎస్ఐఆర్‌పై కేంద్ర ఎన్నికల సంఘం తీరుకు నిరసగా సోమవారం జిల్లా కేంద్రంలో జరిగే భారీ నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, యాదాద్రి లక్ష్మి నర్సింహ్మస్వామి ట్రస్ట్ బోర్డు సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ఓటు చోరీకి పాల్పడుతుందన్నారు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం బిజెపికి తొత్తుగా మారిందని, ప్రధాన ఎన్నికల కమీషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కు కాపాడాలని, ఓటరు జాబితాలో ఓటు తొలగించడం సరియైంది కాదన్నారు. ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయాలకు వ్యతిరేకంగా పార్టీ పిలుపు



మేరకు సోమవారం జనగామలోని నెహ్రూ పార్కు నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వయించి, కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ భారీ ర్యాలీలో కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్ రెడ్డి, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోనాసి క్రాంతి, సేవాదల్ జిల్లా అధ్యక్షులు జాయ మల్లేష్, లింగాలఘనపురం మండల పార్టీ అధ్యక్షులు గాదె మహేందర్‌రెడ్డి, చింతకింది మల్లేష్, టోనే శ్రవన్‌బాబు, పోకల శ్రీనివాస్, మేడిపల్లి మహేష్ కోటా నాయక్ పాల్గొన్నారు.

## ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : భారత రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన ఓటు హక్కును ధ్వంసం చేస్తున్న ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి అని టిజెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ అమిత్ షాల జోడి కేంద్రంలో తమ అధికారాన్ని పదిల పరుచుకోవడానికి చేస్తున్న కుట్రలో భాగమే సర్ ప్రక్రియ అని, ఈసిని ఉపయోగించుకుని సర్ ప్రక్రియ ద్వారా రాష్ట్రాల్లోని ఓట్లన్నీ కొల్లగొట్టి ఆ రాష్ట్రాల్లో అధికారంలోకి రావడమే కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక అని, దానికి కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్‌ను పావుగా వాడుకున్నారన్నారు. స్వతంత్రమైన ఎన్నికల సంఘాన్ని నీరుగార్చి మిగతా ఎన్నికల అధికారుల ప్రమేయం లేకుండానే జ్ఞానేష్



కుమార్ ఫామ్ సిక్స్ ద్వారా అమ్మ నాన్నల ఓట్ల ప్రస్తావన చేస్తూ, యువత ఓట్లు నమోదు కాకుండా అడ్డుపడుతూ, ఉన్న ఓట్లను తొలగిస్తూ జ్ఞానేశ్ కుమార్ ఓట్ల విధ్వంసానికి తెర లేపి రాక్షస ఆనందం పొందుతున్నారని శ్రీనివాస్ అన్నారు. బిఎల్‌వోలు కేవలం అప్లికేషన్లు తీసుకోవడం సరి చేయడం ఈసికి పంపించడం వరకే వారి బాధ్యత మిగతా వ్యవహారాలన్నీ అంటే ఓట్లు ఉంచడం తీసివేయడం ఈసినే చేసేది, భారత రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన అధికారాలను హక్కులను రాజ్యాంగ విలువలను కాలరాస్తూ నియంతృత్వ చట్టాలు చేస్తూ తమ అధికారాన్ని పదులపరచుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ముఖ్యంగా నరేంద్ర మోడీ, అమిత్ షా జోడి చేస్తున్న కుట్రలో భాగమే ఈ ఓట్ల చోరీ కార్యక్రమం అని శ్రీనివాస్ అన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపి జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ప్రజాపక్షం/ములుగు: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్ఎంపి, పిఎంపి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్ఎన్ హరిబాబు ఆధ్వర్యంలో ములుగు జిల్లా ఆర్ఎంపి, పిఎంపి నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా డిబి జనార్ధన్, అధ్యక్షుడిగా జన్నారపు రమేష్, ప్రధాన కార్యదర్శిగా బోరగాని బాబురావు, కోశాధికారిగా రాజేష్ కుమార్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నర్సింహారావు, సదానందం, సంజీవరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తోట అనిల్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎన్ హరిబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందించడంలో ఆర్ఎంపిలు, పిఎంపిలు అందుబాటులో ఉంటున్నారని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో



రాత్రింబవళ్లు ప్రజలకు సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను ఇబ్బందులకు గురిచేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ వైద్యులు ప్రాథమిక చికిత్స అందిస్తూ జీవనోపాధి పొందుతున్నారని, ఆకస్మాత్తుగా వైద్య సేవలు నిలిపివేయాలని సూచిస్తే వారిపై ఆధారపడిన కుటుంబాల పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. రాష్ట్రంలో సుమారు 45వేల మంది గ్రామీణ వైద్యులు ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రాథమిక చికిత్స అందిస్తున్న గ్రామీణ వైద్యులను గుర్తించి, వారికి శిక్షణ తరగతులు నిర్వహించాలని కోరారు. శాస్త్రీయ పద్ధతుల్లో ప్రాథమిక వైద్య సేవలు అందించేలా శిక్షణ కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మల్లయ్యకు అనిల్‌కుమార్ పరామర్శ

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామ 8వ వార్డు సభ్యులు బాషిపెల్లి మల్లయ్య ఇటీవల కాలుకు ఇన్ఫెక్షన్ సోకి అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు దావెర అనిల్ కుమార్ ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని, కార్యకర్తలు మల్లయ్యకు అండగా ఉంటారన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనసూ నర్సింగరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కొమురయ్య, మల్లయ్య, నర్సయ్య, యాదగిరి, కొండయ్య, వెంకన్న, రమేష్, కోటయ్య, శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డిని సన్మానించిన ఉపాధ్యాయులు

ప్రజాపక్షం/దేవరుప్పుల: రాష్ట్ర ముఖ్యమంత్రిని, విద్యాశాఖ అధికారులను ఒప్పించి ఇన్ సర్వీస్ టీచర్లకి ప్రత్యేకమైన టెట్ నిర్వహింపచేసి సకాలంలో ఫలితాలు వెల్లడింపజేసి అందరికళ్లల్లో ఆనందానికి కారకులైన పింగిలి శ్రీపాల్ రెడ్డిని జనగామ జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన నల్ల లలిత రమేష్‌ను శ్రీపాల్‌రెడ్డి సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్సీని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, ప్రాథమిక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే మహిళలకు ఆత్మవిశ్వాసం



ప్రజాపక్షం/చిట్యాల: మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడమే లక్ష్యంగా చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలోని హైస్కూల్‌లో ఆదివారం 'అమ్మకు అక్షర మాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. వివోఏల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ సిరిపెల్లి జంపయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలు విద్యను అభ్యసించడం ద్వారా కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని జంపయ్య అన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ చదువుకోవాలనే ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. అక్షరాస్యతతో ఆత్మవిశ్వాసం పెరగడంతో పాటు ప్రభుత్వ పథకాలు, హక్కులు, బాధ్యతలపై అవగాహన కలుగుతుందని తెలిపారు. సెర్ప్ ఏపిఎం కోటేశ్వర్ రావు మాట్లాడుతూ గ్రామీణ మహిళలకు విద్యను చేరువ చేయడంలో స్వయం సహాయక సంఘాలు, వివోఏలు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మహిళలు చదువుకుంటే పిల్లల విద్యపైనా మరింత శ్రద్ధ చూపుతారని, కుటుంబంలో విద్యా వాతావరణం ఏర్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ సిసి సాంబశివుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు బండి రాజమౌళి, వార్డు సభ్యురాలు మూల మంజుల తిరుపతి, ఎఫ్ఎల్ సిఆర్‌పిలు సుమలత, సమత, నాగలక్ష్మి, వివోఏలు రుక్మాబాయి, అనిత, శ్వేత, గీత, దేవికతో పాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# 1400 కోట్లు బిఆర్ఎస్‌కు పార్టీ ఫండ్ అక్రమంగా వచ్చింది: కవిత

ప్రజాపక్షం/రఘునాథపల్లి : స్వయంగా కేసీఆర్ కుమార్తె, కేటీఆర్ చెల్లెలు కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ కు వచ్చిన 1400 కోట్ల పార్టీ ఫండ్ అక్రమంగా వచ్చిందేనని, దాన్ని తెలంగాణ ఉద్యమకారులకు పంచాలని డిమాండ్ చేస్తుందని, కేసీఆర్ కు నిజంగా ఉద్యమకారులపై ప్రేమ ఉంటే వెంటనే 1400 కోట్ల పార్టీ ఫండ్ ను ఉద్యమకారులకు పంచి నిజాయితీ నిరూపించుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవాల్ చేశారు. ఆదివారం మండలంలోని రామచంద్ర గూడెం,లక్ష్మి తండా, ఇబ్రహీం పూర్, ఫతేషాపూర్ గ్రామాలలో పలు అభివృద్ధి పనుల ప్రారం భోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. అందులో భాగంగా ముందుగా రామ చంద్రగూడెం, లక్ష్మి తండా గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఇబ్రహింపూర్ గ్రామంలో 32లక్షలతో నిధులతో నిర్మించిన సిసి రోడ్లతో పాటు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. తదనంతరం ఫతేషా పూర్ గ్రామంలో 19లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, ఇంది రమ్మ ఇండ్లను సైతం ప్రారంభిం చడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం



శ్రీహరి మాట్లాడుతూ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో గత 1520ఏళ్ళు అవినీతి రాజ్యం ఏలిందని,గత ఎమ్మెల్యే చిల్లర పనులతో నియోజకవర్గ పరువు తీశాడని ఆయన విమర్శించారు.కానీ తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన 3ఏళ్లలోనే నియోజకవర్గ అభివృద్ధికి 1600 కోట్లు మంజూరు చేయించానని ఆయన తెలిపారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని ఏ గ్రామానికి వెళ్లిన జరుగుతున్న అభివృద్ధి పనులు కనిపిస్తా యని చెప్పారు. నియోజకవర్గంలో ఎక్కడ అభివృద్ధి జరగడం లేదు అని విమర్శించే వారు ఒకసారి ఇబ్రహీంపూర్, ఫతేషాపూర్ గ్రామాలకు వచ్చి చుస్తే తెలుస్తుందని హితవు పలికారు. ఇప్పటికే 15 ఏళ్ళు అభివృద్ధి లేక నష్టపోయామని, మళ్ళీ అలాంటి పరిస్థితి రాకుండా ఏ ఎన్నికలు వచ్చినా నిజాయితీగా ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం కష్టపడి పని చేసే వారినే ఎన్నుకోవలని సూచించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు తాను కృషి చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి అశ్వరావుపల్లి రిజర్వాయర్ ద్వారా ఇబ్రహీం పూర్, ఫతే షాపూర్ గ్రామాల చెరువు లు నింపి రెండు పంటలకు సాగు నీరు అందిస్తానని హామీ ఆయన ఇచ్చారు. నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది రాజకీయకక్ష్య తోనే తనపై, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శలు చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. బిఆర్ఎస్ సోషల్ మీడియా లో యూట్యూబ్ చానళ్ళ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీపై జరుగుతున్న దాడిని ప్రతీ కార్యకర్త తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. 10 ఏళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, కల్వకుంట్ల కుటుం బం అధికారాన్ని అడ్డం పెట్టు కొని ధరణి పేరుతో వందల ఎకరాల భూములను కబ్జా చేశారని, వేల కోట్ల ఆస్తులను సంపాదించారని ఆయన ఆరోపించారు. 2014ఎన్నికల అఫిడవిట్ లో కేసీఆర్ ఒక్క ఎకరం కూడా లేదని చెప్పాడని కానీ 2026 నాటికి వందల ఎకరాలు,వేల కోట్ల ఆస్తులు ఎక్కడినుండి ఎలా వచ్చాయో తెలంగాణ ప్రజలకు సమాధా నం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## పిన్‌కోడ్ తప్పులను త్వరలోనే సరిచేస్తాం..



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో నూతనంగా ఇచ్చిన స్మార్ట్ రేషన్‌కార్డుల్లో తప్పుగా వచ్చిన పిన్‌కోడ్‌ను త్వరలోనే సరిచేయడం జరుగుతుందని సర్పంచ్ బుర్ర మురళీగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ పిన్‌కోడ్ తప్పులను బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రాజకీయం చేస్తూ గ్రామంలో అశాంతి సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. పిన్‌కోడ్ తప్పుల విషయాన్ని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే సవరణలు చేయడం జరుగుతుందని తహశీల్దార్ హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఎవరు ఆందోళన చెందవద్దని తెలిపారు.

## నిత్యావసర సరుకుల పంపిణీ..



**ప్రజాపక్షం/ శివ్వంపేట:** శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామానికి చెందిన దాసరి పెద్ద మల్లమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న బాధిత కుటుంబానికి ఆదివారం తాజా మాజీజడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా సహకారంతో నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తనవంతు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రమాదం పొంచి ఉంది కంచె ఏర్పాటు చేయండి

**ప్రజాపక్షం / నిజాంపేట్ :** ట్రాన్స్ఫార్మర్ కు రక్షణ కంచె లేకపోవడంతో ప్రమాదాన్ని పొంచి ఉంది. నిజాంపేట తహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళే మార్గంలో ప్రైవేట్ పాఠశాల వెనుకాల ట్రాన్స్ఫార్మర్ ఉంది. నిత్యం తహసిల్దార్ కార్యాలయానికి ప్రజలు వస్తూ ఉంటారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగితే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ట్రాన్స్ఫార్మర్ కు ఎలాంటి రక్షణ కంచె లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని, వెంటనే సంబంధిత అధికారులు రక్షణ కంచె ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.



## ప్రతి మహిళ అక్షరాస్యత సాధించాలి



**ప్రజాపక్షం / నిజాంపేట్ :** నిజాంపేట, ప్రతి మహిళ అక్షరాస్యత సాధించాలని ఏపీఎం అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామైక్య సమాఖ్య సంఘ సభ్యులకు 'ఉల్లాస్' కార్యక్రమంలో భాగంగా అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తూ చదువు నేర్పించారు. అనంతరం వాలంటీర్లకు రాత పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ చలిమేటి నరేందర్, వీఓఏలు లక్ష్మి, సౌందర్య, పద్మ, వనజ, రాణి, లెర్నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక కట్టడాలను సంరక్షించాలి



**ప్రజాపక్షం/వెల్దుర్తి :** పర్యాటక ప్రాంతాల సందర్శన అంటే మన సాంస్కృతి సంప్రదాయాలను తెలుసుకుంటూ ప్రకృతితో మమేకం కావడమేనని తహాసిల్దార్ విజయలక్ష్మి అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లావెల్దుర్తి మండల కేంద్రంలో ఎంపీడీవో విగ్నేశ్వర్ ఆయా శాఖల అధికారుల తో కలిసి ఆదివారం మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం నుంచి శిలా తోరణం వరకు డప్పుసప్పుల మధ్య ర్యాలీ నిర్వహించారు. అక్కడున్న కట్టడాలను పరిశీలించారు. క్రీస్తు శకం; 1162 సంవత్సరాల క్రితం 12వ శతాబ్ది కాలం నాటి శివాలయం వైష్ణవ ఆలయం కాలభైరవి నాగదేవతల విష్ణుమూర్తి దేవాలయాలను సందర్శించారు. 12వ శతాబ్ది కాలంలో ప్రోల రాజు పరిపాలనలో రుద్రమ దేవుడు తన తండ్రి పోలరాజు ను రుద్రమదేవుడు చంపి తన సామ్రాజ్యాన్ని స్థాపించి శిలా తోరణాన్ని వైష్ణవ శివ ఆలయాలను నిర్మించాడని ద్రావిడ భాషలో శిలా తోరణం పై చక్కించడం జరిగిందని పెద్దలు చెప్పారు. వెల్దుర్తికి పేరు శిలా తోరణం నుండి వెలుతురు సూర్యుని కిరణాలు విష్ణుమూర్తి పై పడటంతో వెలుతురు వెదజల్లడంతో వెలుతురే వెల్దుర్తి గా మారిందని చారిత్రక కట్టడాల ద్వారా తెలిసిందని గ్రామ పెద్దలు సూచించారు. చారిత్రాత్మక కట్టడాలను పరిరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో విజ్ఞేశ్వర తెలిపారు. తత్రాత్మక కట్టడాలను పరిరక్షణ కోసం ప్రహరి గోడ ప్రభుత్వ నిర్మాణం చేపట్టి పరిరక్షించాలని రిటైర్డ్ టీచర్ వెంకటరమణ విజ్ఞప్తి చేశారు. చారిత్రాత్మ కట్టడాలను పరిరక్షించి భావితరాలకు చరిత్ర ఇలా ఉంది అని తెలపడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు మహిళా సంఘాల సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** ధూల్మిట్ట మండలం జాలపల్లి గ్రామంలోని చెక్‌డ్యామ్ వద్ద గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్‌లు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్ గంగమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చెట్కూరి కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రకృతి సహకరించడంతో మోయతుమ్మెద వాగుపై నిర్మించిన 12 చెక్‌డ్యామ్‌లు నిండుకుండలా మారడం సంతోషకరమన్నారు. నీటి నిల్వలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. "రిజార్వాయర్లు ఆధునిక దేవాలయాలంటూ" మాజీ దివంగత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పేర్కొన్న విషయాన్ని కమలాకర్ గుర్తుచేశారు. నాగార్జున సాగర్ శ్రీశైలం, శ్రీరాంసాగర్, జూరాల వంటి అనేక ప్రాజెక్టుల నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వాల పాత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాలపల్లి గ్రామ ఉప సర్పంచ్ పరుశరాం గౌడ్, వార్డుసభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్, రైతులు గ్రామస్థులు పాల్గోన్నారు.

## అటవీ సంపదలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** పట్టణ సమీపంలోని అర్బన్ పార్క్‌ను పర్యాటక కేంద్రంగా ఉండాలి. మున్సిపల్ చైర్పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్ అడవి ప్రాంతంలో గల అర్బన్ పార్క్‌లో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేపట్టారు. 8703 ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న నిర్వహిస్తారన్నారు. పర్యాటకం ద్వారా ఉపాధి, స్థానిక ఆర్థిక అభివృద్ధి చేకూరుతుందని, చారిత్రాత్మక కట్టడాలు, ప్రకృతి, అటవీ సంపదను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 8703 ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భారతి, ఎఫ్ఆర్వో దివ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఏపీవో అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విఠల్ ఆధ్వర్యంలో హైద్రాబాద్ కు వెళ్లిన పద్మశాలి సంఘం నాయకులు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతినీ పురస్కరించుకుని హైద్రాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించే సమావేశానికి ఆదివారం రోజు పాపన్నపేట మండల కేంద్రం చేనేత సహకార సంఘం అధ్యక్షుడు కొడపాక విట్టల్ ఆధ్వర్యంలో పాపన్నపేట పద్మశాలి సంఘం నాయకులు తరలి వెళ్లారు. హైద్రాబాద్ తరలి వెళ్ళిన వారిలో పాపన్నపేట చేనేత సహకార సంఘం చైర్మన్ కొడపాక విట్టల్, ఉపాధ్యక్షులు పల్లె సంగమేశ్వర, డైరెక్టర్లు దాసరి యాదయ్య, అచుకట్ల గురునాథం, పల్లె లక్ష్మణ్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వళ్ళందేశి శ్రీనివాస్, పోల శ్రీనివాస్, పల్లె రాజు, బీకొండ సంపత్ తదితరులు పాల్గొన్నారు.




## బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షునిగా సతీష్ ఎన్నిక



**ప్రజాపక్షం/పాపన్నపేట :** భారతీయ జనతా యువమోర్చా మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పాపన్నపేట మండలం కేంద్రానికి చెందిన సుంకరి సతీష్ నియామకమైనట్లు ఆదివారం ఒక ప్రకటన తెలిపారు. భారతీయ జనతా పార్టీ మెదక్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, యువమోర్చా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి రెండవసారి జిల్లా బాధ్యత ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని తెలిపారు.

## నేడు ప్రజావాణి ఎంపీడీవో శ్రీనివాస్



**ప్రజాపక్షం/రేగోడుః** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మండల స్థాయి ప్రజావాణి సోమవారం రేగోడు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ ప్రజల సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు. ప్రజల సమస్యలను సంక్షేమ పథకాలను ప్రజావాణి ద్వారా దరఖాస్తు చేసుకుంటే తక్షణమే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

## బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సాయిబాబా గౌడ్



**ప్రజాపక్షం / మెదక్ :** భారతీయ జనతా యువ మోర్చా(బిజేవైఎం) జిల్లా ప్రధాన కార్యదర్శి గా మెదక్ మండలం బొల్లారం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు రామస్వామి సాయిబాబా గౌడ్ ను నియమిస్తూ ఆదివారం బిజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సాయిబాబా గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజులను వెంటనే విడుదల చేయాలని అయన డిమాండ్ చేశారు.

## పర్యాటక దినోత్సవ సమావేశానికి హాజరైన గౌడ సంఘం



**ప్రజాపక్షం /నిజాంపేట్ :** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మెదక్‌లో నిర్వహించిన సమావేశానికి నిజాంపేట మండల గౌడ సంఘ సభ్యులు తరలివెళ్లారు. కార్యక్రమానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, ఆర్డీవో రమాదేవి, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. పర్యాటక రంగ అభివృద్ధి, చారిత్రక ప్రదేశాల ప్రాధాన్యతపై నిర్వహించిన సమావేశంలో గౌడ సంఘ సభ్యులు బజార్ సిద్ధ గౌడ్,జీడి రాములు గౌడ్,మల్లేశం గౌడ్,స్వామి గౌడ్, అంజా గౌడ్, బాలా గౌడ్, కిషన్ గౌడ్,యాద గౌడ్, నర్సా గౌడ్, వెంకట్ గౌడ్, రంగమొల్ల అంజాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో అడ్డుకోవడం సాంప్రదాయమా?

**ప్రజాపక్షం/రేగోడుః** గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునే సమమయం లో, అడ్డుకోవడం సాంప్రదాయం కాదని టిఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ కమిటీ అధ్యక్షుడు రాచోటి సుభాష్ ఆదివారం ఆరోపించారు. రేగోడు లో బసవ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జరిగిన శోభయాత్రను గ్రామంలో తిరగకుండా కొందరు కావాల్సి అడ్డుకున్నారని తెలిపారు. ఉద్దేశపూర్వకంగానే రాజకీయంగా అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని తెలిపారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు ఇంటి ఆవరణలో పార్కు చేసిన కారు అద్దం పగలగొట్టారని తెలిపారు.

## చరిత్రకు ఊపిరిపోద్దాం.. కట్టడాలను సంరక్షిద్దాం..!

**ప్రజాపక్షం/పాపన్నపేట :** చారిత్రక కట్టడాలు మన సంస్కృతి, వారసత్వానికి ప్రతీకలని, వాటిని కాపాడుకోవడం కేవలం అధికారుల బాధ్యత కాదని, పజలందరూ భాగస్వాములై సంరక్షించాల్సిన అవసరం ఉందని ఎంపీడీఓ విష్ణువర్ధన్, సర్పంచ్ పావని నరేందర్‌గౌడ్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాణిశంకరమ్మ చరిత్రకు నిలయంగా ఉన్న బురుజు వద్ద ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి చారిత్రక కట్టడం, రాణిశంకరమ్మ పాలనా వైభవాన్ని గుర్తుచేసుకున్నారు. రాణిశంకరమ్మ పాలనకు, ఆనాటి చారిత్రక ఘట్టాలకు సాక్ష్యాలుగా నిలిచిన కట్టడాలను భావి తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు పేర్కొన్నారు. కాలక్రమంలో చారిత్రక ఆనవాళ్లు శిథిలావస్థకు చేరకుండా వాటి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాపన్నపేట ప్రాంతంలో ఉన్న చారిత్రక ప్రదేశాలకు విస్తృత ప్రచారం కల్పించి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తే స్థానిక ప్రాంతానికి మరింత గుర్తింపు లభిస్తుందని తెలిపారు. యువత చారిత్రక వారసత్వంపై అవగాహన పెంచుకుని, కట్టడాల సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు







**ప్రజాపక్షం/ములుగు:** తెలంగాణ ఉద్యమనేత, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మశాలి సమాజ ప్రముఖుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ములుగు జిల్లా సంక్షేమ భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధుసూదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కల్వారపు వేణుగోపాల్, చేనేత సహకార సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు కందగట్ల సారయ్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బాసని రామూర్తి, ముంజాల బిక్షపతి, స్వాతంత్ర్య సమరయోధుడు చిందం రాయమల్లు, బిసి సంక్షేమశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ సేవలు శిరస్మరణీయమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో, స్వాతంత్ర్య ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి తెలంగాణ ఉద్యమం కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు.నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన బాపూజీ ఆశయాలు, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, ఆర్ఐ రత్నం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ ఉద్యమ నేత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా జరిగాయి. స్థానిక గాంధీ సెంటర్‌లో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అనంతరం సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం ప్రతినిధులు వెంకటేశ్వర్లు, మధు, రవి, విజయ్‌కుమార్, అశోక్, లక్ష్మణ్, నరసయ్య, సతీష్, రమేష్, శ్రీనివాస్, సతీష్, యాదగిరి, శివ, ప్రభాకర్, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయ్యాలని బాపూజీ 111 జయంతి వేడుకను వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఆదివారం మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు నాగెల్లి జ్యోతిప్రకాష్ ,పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని మల్లయ్య ,మాజీ ఎంపిటిసి వైనాల వీరస్వామి బూస లక్ష్మణ్‌మూర్తి తదితరులు పాల్గోన్నారు .

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 112వ జయంతి వేడుకలను వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ ఎంజిఎం సమీపంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మాజీ మంత్రి, ఎంఎల్‌సి బస్వరాజ్ సారయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాపూజీ దేశానికి, తెలంగాణ సమాజానికి అందించిన సేవలను పలువురు నాయకులు స్మరించుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు సామాజిక న్యాయం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బస్వరాజ్ కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్, కాంగ్రెస్ నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు, కుల సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రాయపర్తి:** సామాజిక న్యాయం సాధించడమే కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయం అని బిసి హక్కుల సాధన సమితి గౌరవ అధ్యక్షుడు గజవెల్లి ప్రసాద్ అన్నారు. మండలంలోని తిర్మలాయపల్లి గ్రామంలో బిసి హక్కుల సాధన సమితి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మచ్చ కుమారస్వామి, కోశాధికారి పాము మనోహర్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్రబోయిన ఉప్పలయ్య, మండల కోశాధికారి రాచకొండ పురుషోత్తం, పాము మనోహర్, మెరుగు రంజిత్ గౌడ్, మెరుగు రమేష్, గడ్డం నరసింహారాములు, ఆవునూరు ఎల్లయ్య, గడ్డం నరేందర్, దొంతర వీణ వెంకటయ్య, సోమయ్య, కుక్కల సంపత్, ఆడపు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం / నర్సంపేట :** కొండా లక్ష్మణ్ బాపూజి ఆశయాలను కొనసాగించాలని నర్సంపేట మున్సిపాలిటీ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, చేనేత సహకార సంఘాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి 111వ జయంతిని పట్టణ పద్మశాలి సంఘం నందు సంఘ అధ్యక్షులు కూచన రవీందర్ అధ్యక్షతన నిర్వహించగా కొండా లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. . ప్రభుత్వం పద్మశాలీలకు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఆసరా పించన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ కార్పోరేషన్ ఈడీ ఉపేందర్‌కు వినతిపత్రం అందజేశారు. బాపూజి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి డా. పెండెం భాస్కర్, డాక్టర్ జయుడు, మండల శ్రీనివాస్, గాజుల రాము, కోదాటి వీరస్వామి, తుమ్మ ఏకాంబ్రం, పెండెం వెంకటేశ్వర్లు, బాల్నె జగన్, కోదాటి గోపాలకృష్ణ, పెండెం శివానంద్ ,రచ్చ శ్రీనివాస్, వెంగళ బిక్షపతి, పెండెం రాజు, చిప్ప శ్రవణ్ , ఆడెపు చంద్రశేఖర్, కొండె క్రాంతి కుమార్, కూచన సరస్వతి, తుమ్మ పద్మ, గుల్లపల్లి భాగ్యలక్ష్మి , మార్తా అశోక్, దుస్స రాము, పెండెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** మహనీయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ దేశానికి, సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం వ్యాఖ్యానించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని పురస్కరించుకుని హనుమకొండ కలెక్టరేట్ నుండి ఏకశిలా పార్క్ వరకు పద్మశాలి కులస్తులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతితో పాటు వర్ధంతి వేడుకను కూడా అధికారికంగా నిర్వహించాలని, వరంగల్ లో నిర్మిస్తున్న విమానాశ్రయానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని, కేంద్రం వచ్చే జయంతి లోపు బాపూజీకి భారత రత్న ప్రకటించి ఆయన జాతికి చేసిన సేవలను గుర్తించాలని, ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొప్ప శివ శంకర్, గుర్రపు కోటేశ్వర్,సత్యనారాయణ, హేమంత్ కుమార్, సురేష్,రాంబాబు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి ఉత్సవాలను కమలాపూర్ పట్టణ పద్మశాలి యూత్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ పద్మశాలి యూత్ అధ్యక్షుడు ఆడెపు శ్రీకాంత్ మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాటంలో, స్వాతంత్ర్య ఉద్యమంలో తన వంతు పాత్ర పోషిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసి తెలంగాణ ఉద్యమం కోసం తన మంత్రి పదవిని త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు బైరి జనార్ధన్, పట్టణ కుల సంఘం అధ్యక్షులు బైరి దశరథం, కమలాపూర్ పట్టణ పద్మశాలి యూత్ ప్రధాన కార్యదర్శి మార్గం చైతన్య కుమార్, యూత్ ఉపాధ్యక్షుడు తుమ్మ రాజేష్, ప్రతి ఒక్కరికి ఆసరా పించన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ క్యాషియర్ చెనుమల్ల శ్రీకాంత్, కార్యదర్శిలు చేరాల సాయి కిరణ్, ఆడేపు వినయ్, డైరెక్టర్లు ఉడుత సురేష్, బూర రాజు, గాజుల అరుణ్, చెనుమల్ల రంజీత్, తుమ్మ రఘుపతి, చందనాల నాగరాజ్, బైరి వెంకటరమణ, సహకార సంఘం డైరెక్టర్లు చేరాల సారంగం, చేరాల వెంకట్రాజ్యం, మాజీ వార్డు మెంబర్లు వావివాల మురళి, బైరి రాజేష్, వెల్ది రాఘవులు, ఆడెపు సాంబయ్య, చేరాల కిషన్, మార్త విజయ్, చేనేత కార్మికులు, కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మర్రిపల్లిగూడెంలో

మర్రిపల్లిగూడెంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు పద్మశాలి చేనేత సహకార సంఘం, పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు పోరండ్ల రమేష్, కుల సంఘం అధ్యక్షులు దవ్వ రమేష్, గ్రామ సర్పంచ్ కదురు కవిత తిరుపతి, ఉప సర్పంచ్ తాడేం రాజేందర్, వార్డు సభ్యులు ఐలు కొమురయ్య, మాజీ సర్పంచ్ పోరండ్ల రమేష్, ఏలిమి కుమారస్వామి, ఇనుగాల విజయ్, మాజీ ఉప సర్పంచ్ రత్నాకర్, గట్టు శ్రీధర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఇనుగాల ఐలయ్య, బిసి సంఘం నాయకులు రాసమల్ల లక్ష్మణ్, పద్మశాలి కుల సంఘం మాజీ అధ్యక్షులు బండారి వెంకన్న, చేనేత సహకార సంఘం డైరెక్టర్లు అశోక్, రామచంద్రం, వేముల ఎల్లమ్మ, పోరండ్ల లక్ష్మి , మంత్రి సాంబయ్య, పద్మశాలి కులసంఘం డైరెక్టర్లు, పద్మశాలి కుల బాంధవులు పోరండ్ల మురళి, కనకయ్య, మొగిలి, సుదర్శన్, వేముల మొండయ్య, అన్నయ్య, గౌరీ శంకర్, పురషోత్తం, చిందం కృష్ణ, మల్లిఖార్జున్, చేనేత కార్మికులు మహిళా మణులు, గ్రామ నాయకులు పోలోజు రాజేశం, ఇనుగాల బిక్షపతి, మోతె జగన్, బండారు తిరుపతి, ఇనుగాల సుమంత్, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, యువత పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/రామాయంపేట:** తెలంగాణ తొలితరం ఉద్యమనేత కొండా లక్ష్మణ్ బాపూజి 111వ జయంతి వేడుకలను రామాయంపేట పట్టణంలో పద్మశాలి సంఘం అధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ కౌన్సిలర్లు, పద్మశాలి సంఘం, బీసీ సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా కౌన్సిలర్ గజవాడ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ సాదన ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలక పాత్ర పోషించారని, పదవులను తృణప్రాయంగా త్యాగం చేసిన ఘనత అయనకే దక్కిందన్నారు. అలాంటి మహనీయుల వేడుకలు జరుపుకోవడం సంతోషకరమైన విషయమన్నారు. పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు మద్దెల రమేష్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజి తెలంగాణ సాదన కోసం చేసిన ఉద్యమాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వం పద్మశాలీలకు ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఆసరా పించన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ కార్పోరేషన్ ఈడీ ఉపేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ పుట్టి సందీప్, కాంగ్రేస్ పార్టీ నాయకులు పోచమ్మల గణేష్, దాకి స్వామి, చింతల స్వామి, చింతల యాదగిరి, దామోదర్, బిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మెన్ పల్లె జితెందర్‌గౌడ్, దోమకొండ యాదగిరి, మర్కు దత్తు, బీసీ సంఘం నాయకులు మెట్టు గంగారాం, పద్మశాలి సంఘం నాయకులు మద్దెల సత్యం, బల్ల యాదగిరి, కర్రె నరేందర్, బల్ల సుదాకర్, మద్దెల భరత్‌తో పాటు పాల్గొన్నారు.





